19–05–2020

అమరావతి

- మళ్లీ ఎకనామీకి పరుగులు
- సంక్షేమంతో పాటు ఆర్థిక పునరుద్ధరణ
- పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో క్యాలెండర్ ప్రకటన
- కోవిడ్ అంటే భయం, ఆందోళన పోవాలి
- పరీక్షలు, వైద్యానికి ప్రజలు ముందుకు రావాలి.. ఇదే అంతిమ పరిష్కారం
- భవిష్యత్తులో గ్రామ స్థాయికి కోవిడ్‌పరీక్షలు
- గ్రామస్థాయిలో విత్తన పంపిణీతో చారిత్రక మార్పులు
- గ్రామస్వరూపాన్ని మార్చనున్న వైయస్సార్ ఆర్బీకేలు
- తిరిగొచ్చిన వలసకూలీలకు దండిగా పనులు
- అందరికీ జాబ్ కార్డులు.. కూలీల సంఖ్య రెట్టింపు
- ఇసుక, మద్యం అక్రమాలకు చెక్
- ఎవరు తప్పు చేస్తున్నా ఉపేక్షించాల్సిన పనిలేదు
- నియంత్రణ చర్యలతో గణనీయంగా తగ్గిన మద్యం వినియోగం
- ఆగస్టు 3న పాఠశాలల ప్రారంభం
- జులై 31లోగా పాఠశాలల్లో నాడు–నేడు కార్యక్రమాలు
- జిల్లాకు మూడు జేసీలతో విధినిర్వహణలో స్పష్టత
- గ్రామంపైన ఇంతగా దృష్టిపెట్టిన ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేదు
- స్పందనలో భాగంగా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జేసీలతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

అమరావతి: క్యాంపు కార్యాలయంలో స్పందనపై కలెక్టర్లు, జేసీలు, ఎస్పీలతో సీఎం శ్రీ వైయస్.జగన్ వీడియో కాన్ఫరెన్స్

మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొడాలి నాని, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతమ్ సవాంగ్‌తో పాటు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరు.

**వీడియో కాన్ఫరెన్స్ లో చర్చకు వచ్చిన ప్రధాన అంశాలు:**

— కోవిడ్—19

— ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల క్యాలెండర్

— ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధత

— జాతీయ ఉపాధి హామీ పథకం, ఆర్‌బీకేలు, వైయస్సార్ గ్రామ క్లినిక్స్, గ్రామ సచివాలయాలు.

— తాగునీరు. వేసవిలో కార్యాచరణ ప్రణాళిక.

— పాఠశాలల్లో నాడు — నేడు

— పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ

— ఇసుక, మద్యంలో అక్రమాల నివారణ

— జిల్లాకు ముగ్గురు జేసీలు, వారి విధులు

అమరావతి:

- వివిధ అంశాలను ప్రస్తావిస్తూ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ప్రస్తావించిన కీలక అంశాలు.

**రాష్ట్రంలో కోవిడ్–19 పరిస్థితి:**

- దేశంలోనే అత్యధికంగా 2,48,711 శాంపిళ్లు పరీక్షలు చేశాం: ముఖ్యమంత్రి
- ప్రతి పదిలక్షల జనాభాకు 4840 మందికి పరీక్షలు చేశాం
- పరీక్షల్లో మనం (ఆంధ్రప్రదేశ్) నంబర్ ఒన్
- కరోనా వైరస్ నుంచి 1527 మంది పూర్తిగా రికవరీ అయ్యారు
- 705 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. (వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు)
- రాష్ట్రంలో 0.94 శాతం పాజిటివిటీ ఉంది
- 63.82 శాతం రికవరీ రేటు ఉంటోంది..
- 2.06 శాతం మరణాల రేటు.
- ఈ డేటా అంతా చూశాక మనం కోవిడ్–19ను బాగానే నియంత్రించామని చెప్పగలం:
- నేను ప్రతిసారీ చెప్తున్నాను నా బలం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు అని.
- ఉత్తమ సామర్థ్యం ఉన్న వారిగా మిమ్మల్ని గుర్తించి బాధ్యతలు అప్పగించాం:
- పూర్తి నమ్మకం, విశ్వాసం మీపై పెట్టాను:
- అందుకే మీరే మా బలమని చెప్తున్నాను:
- కలెక్టర్లు, ఎస్పీలు బాగా పరిపాలన చేస్తే.. ప్రభుత్వం కూడా బాగా పరిపాలన చేసినట్టే:
- మీరు కోవిడ్ –19 నివారణలో అద్భుతంగా పని చేశారు:
- గ్రామ వాలంటీర్, గ్రామ సచివాలయం, ఆశా వర్కర్లు, ఏఎన్ ంలు, డాక్టర్ల దగ్గర నుంచి, కానిస్టేబుళ్లు, ఎస్సైలు, పారిశుద్ధ్య కార్మికులు అందరూ అద్భుతంగా పని చేశారు:

## ఇప్పుడు ఏం చేయాలి?:

- మనం ఇప్పుడు నాలుగో విడత లాక్‌డౌన్‌లోకి అడుగుపెట్టాం:
- ఇంతకు ముందు మనం అనుసరించిన పద్ధతి వేరు:
- ఇప్పుడు నాలుగో విడత లాక్‌డౌన్లో అనుసరిస్తున్న పద్ధతి వేరు:
- ఈ విడతలో మనం ఆర్థిక వ్యవస్థను తిరిగి ప్రారంభించాల్సి ఉంటుంది:
- కోవిడ్ –19 నివారణపై దృష్టి కొనసాగిస్తూనే, మరోవైపు ఆర్థిక వ్యవస్థను ప్రారంభించాల్సిన అవసరం ఉంది:
- ఎకానమీ పూర్తిగా ఓపెన్ కావాలి:
- దీంట్లో కలెక్టర్లు, ఎస్పీలు భాగస్వామ్యం కావాలి:
- షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, మతపరమైన కార్యక్రమాలు, సదస్సులు.. ఇవి తప్ప మిగిలిన చోట్ల కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకుని వాటిని ప్రారంభించాల్సి ఉంది:
- చిన్న చిన్న దుకాణాల దగ్గర నుంచి ప్రతీదీ కూడా ఓపెన్ చేయాలి:
- రాబోయే రెండు మూడు రోజుల్లో ప్రజా రవాణా కూడా ప్రారంభం అవుతుంది:
- ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ట్యాక్సీలు, ప్రైవేటు వాహనాలు ప్రారంభం అవుతాయి:
- ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలి, భౌతిక దూరం పాటించాలి:
- ఈ రెండూ తప్పనిసరిగా పాటిస్తూ.. అన్నీ ఓపెన్ కావాలి.

## భయం తొలగాలి:

- మనం కోవిడ్–19తో కలిసి జీవించాల్సి ఉంటుంది:
- కోవిడ్ –19 సోకిన వారిని వివక్షతో చూడడం అన్నది సమాజం నుంచి తొలగించాలి:
- ప్రజల్లో భయాందోళనలను పూర్తిగా తొలగించాలి:
- కోవిడ్ సోకిన వారిని వివక్షతతో చూడకూడదు:

- రాబోయే కాలంలో కోవిడ్ రాని వారు ఎవ్వరూ ఉండరేమో?:
- అది వస్తుంది.. పోతుంది కూడా :
- కోవిడ్ పట్ల భయాన్ని తొలగించాలి:
- ఈ వైరస్ పట్ల ప్రజల్లో అవగాహన, చైతన్యాన్ని కలిగించాలి.

**ఎలాంటి పరిస్థితి రావాలి?:**

- ప్రజలు తమకు తాముగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకునేలా ముందుకు వచ్చేలా చూడాలి:
- ప్రజలు స్వచ్ఛందంగా తమ ఆరోగ్య పరిస్థితి గురించి చెప్పే పరిస్థితి రావాలి:
- దీన్ని మనం ప్రోత్సహించాలి:
- పరీక్షల కోసం ఎవర్ని సంప్రదించాలి? ఎక్కడకు వెళ్లాలి? ఎలా పరీక్షలు చేయించుకోవాలన్నది ఎడ్యుకేట్ చేయాలి?:
- పరీక్షల సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి:

**ఈ ప్రక్రియలో ఇంకా..:**

- రాబోయే రోజుల్లో వైయస్సార్ విలేజ్, వార్డు క్లినిక్‌స్‌ను తీసుకొస్తున్నాం:
- వీటి నిర్మాణం కలెక్టర్ల ప్రథమ పనిగా భావించాలి:
- అనుమానం ఉన్న వారు అక్కడకు వెళ్లి.. పరీక్షలు చేయించుకుని మందులు తీసుకునే ప్రక్రియ చాలా సాఫీగా సాగిపోవాలి:
- ప్రజలకు అందుబాటులో టెస్టింగ్ సదుపాయాలను తీసుకు వెళ్లాలి:
- ప్రజల్లో పూర్తిగా భయాందోళనలను తొలగించాలి:
- కంటైన్‌మెంట్ క్లస్టర్ల పరిధిని తగ్గించుకుంటూ వెళ్లాలి:
- భౌతిక దూరం పాటించేలా, మాస్క్‌లు ధరించేలా, చేతులు శుభ్రపరుచుకునేలా ప్రజల్లో పూర్తి అవగాహన, చైతన్యం కలిగించాలి:

- ఆస్పత్రులను పూర్తిగా సన్నద్ధం చేసుకోవాలి:
- కోవిడ్ కేసుల్లో 98 శాతం మంది రికవరీ అయ్యి ఇంటికి వెళ్లిపోతున్నారు:
- 85 శాతం మంది ఇంట్లోనే చికిత్స పొంది కోలుకుంటున్నారు:
- ఈ రెండు ముఖ్యమైన విషయాలను పరిగణలోకి తీసుకోవాలి.
- ఇక రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారితో పాటు, దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్నవారే మరణానికి గురవుతున్నారు:
- వైరస్ సోకిన వెంటనే వారు ఆస్పత్రికి రాగలిగితే.. మరణాలు లేకుండా చూడగలం:
- కాని, వైరస్ వల్ల భయాందోళన కారణంగా వారు బయటకు చెప్పుకునే పరిస్థితి ఉండడం లేదు:
- చివర దశలో ఆస్పత్రికి వస్తున్నారు:
- అలాంటి పరిస్థితుల్లో వారిని కాపాడ్డం కష్టం అవుతుంది:
- వైరస్ రావడం తప్పు కాదు, వస్తే.. వైద్య సిబ్బందికి చెప్తే చాలు.. వారు అన్నిరకాలుగా తోడుగా ఉంటారు:
- ఎకానమీ ఓపెన్ చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలి:

## ప్రభుత్వ కార్యక్రమాలు – క్యాలెండర్

- ఎకానమీని ఎలా పునరుద్ధరించాలి? తిరిగి ఎలా పునరుత్తేజం తీసుకురావాలి? అన్న ఆలోచనతో ఈ క్యాలెండర్ తయారు చేశాం:
- కలెక్టర్లు, జేసీలు దీన్ని జాగ్రత్తగా అమలు చేయాలి.

## మే 22వ తేదీ:

- ఎంఎస్ఎంఈలకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో బకాయి పెట్టిన ప్రోత్సాహకాల (ఇన్సెంటివ్) మొత్తం రూ.905కోట్లలో సగం చెల్లింపు.
- మిగిలిన సగం మొత్తం జూన్‌లో చెల్లింపు.
- రాష్ట్రంలోని దాదాపు 10 లక్షల ఉద్యోగాలను ఎంఎస్ఎంఈలు ఇస్తున్నాయి:

- ఆ యూనిట్లుల.. వారి కాళ్ల మీద వారు నిలబడాలి:
- కరెంటు ఫిక్స్‌డ్ ఛార్జీలు కూడా రద్దు చేస్తూ జీవో ఇచ్చాం:
- 3 నెలల పాటు ఆ ఛార్జీలు రద్దు అవుతాయి:

**మే 26వ తేదీ:**

- అర్చకులు, పాస్టర్లు, ఇమామ్స్, మౌజంలకు రూ.5 వేల చొప్పున ఒన్‌టైం సహాయం.

**మే 30వ తేదీ:**

- రైతు భరోసాకేంద్రాలు ప్రారంభం అవుతాయి:
- గ్రామాల ఆర్థిక వ్యవస్థను ఇవి మారుస్తాయి:
- దీని కోసం ఒక జేసీని కూడా పెట్టాం:
- గ్రామాల్లో ఆర్బీకేలు విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయి.

**జూన్ 4వ తేదీ:**

- వైయస్సార్ వాహన మిత్ర ఇస్తున్నాం:
- సొంత ఆటో, సొంత క్యాబ్ ఉన్న వారికి జూన్ 4న రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం.

**జూన్ 10వ తేదీ:**

- జూన్ 10 న నాయిబ్రూ బ్రాహ్మణులు, రజకులు, టైలర్లు.. షాపులున్న ప్రతి ఒక్కరికీ రూ.10వేలు ఏడాదికి ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టాం:

**ఆమేరకు ఇస్తున్నాం:**

- జూన్ 17న మగ్గమున్న ప్రతి చేనేత కుటుంబానికి వైయస్సార్ నేతన్న నేస్తం ఇస్తాం:
- ఆప్కోకు సంబంధించిన గత ప్రభుత్వం పెట్టిన బకాయిలన్నీ ఇదే తేదీన చెల్లిస్తాం:

- మాస్క్‌ల తయారీకి ఆప్కో దగ్గరనుంచి బట్ట తీసుకున్నాం. ఆ బట్టకుసంబంధించిన డబ్బుకూడా వెంటనే చెల్లిస్తున్నాం:
- జూన్ 24న వైయస్సార్ కాపునేస్తం అమలు చేస్తున్నాం:
- 45–60 సంవత్సరాల మధ్యలో ఉన్న ప్రతి అక్కకూ తోడుగా ఉండేందుకు రూ.15వేలు ఇస్తున్నాం:
- జూన్ 29న ఎంఎస్ఎంఈలకు సంబధించి రెండో విడత రూ.450 కోట్లు విడుదల :
- జులై 1న 104, 108 కొత్త అంబులెన్స్‌లు ప్రారంభం
- మొత్తం 1060 కొత్త వాహనాలు ప్రారంభం
- ఇవన్నీ ప్రజలకు అందుబాటులో వస్తాయి
- జులై 8న వైయస్సార్‌గారి పుట్టినరోజు
- ఈరోజున ఇళ్లపట్టాలు పంపిణీ
- 27 లక్షల ఇళ్లపట్టాలు పంపిణీ
- జులై 29న రైతులకు సంబంధించి వడ్డీలేని రుణాలు
- ఆగస్టు 3వ తారీఖున వైయస్సార్ విద్యా కానుక
- పిల్లలకు యూనిఫారం, పుస్తకాలు, బ్యాగు, బెల్టు, షూలు, సాక్సులు ఇస్తాం
- ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం నాడు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ
- ఐటీడీఏలున్న కలెక్టర్లు అందరు కూడా దీనిపై దృష్టిపెట్టాలి
- ఆగస్టు 12వ తేదీన వైయస్సార్ చేయూత
- ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ అక్కకు 45–60 ఏళ్ల మధ్య ఉన్నవారు రూ.18,750లు ఆరోజు పెట్టబోతున్నాం
- ఆగస్టు 19న వైయస్సార్ వసతి దీవెన కార్యక్రమం
- ఉన్నత చదువులు చదువుతున్న పిల్లలకు భోజనం,లాడ్జింగ్ కోసం
- పిల్లల తల్లులకు రూ.10వేల చొప్పున మొదటి దఫా వసతి దీవెన

- ఆగస్టు 26న హౌసింగ్ నిర్మాణం
- 15 లక్షల వైయస్సార్ హౌసింగ్ శాంక్షన్, ఇళ్ల నిర్మాణం ప్రారంభం
- ఎకనామీని ఇది ఓపెన్ చేస్తుంది
- సెప్టెంబరు 11న వైయస్సార్ ఆసరా
- ఎన్నికల నాటికి ఉన్న రుణాలను నాలుగు దఫాల్లో అక్కచెల్లె మ్మలకు తోడుగా ఉంటామని చెపాం
- మొదటి దఫా సెప్టెంబరు 11న వైయస్సార్ ఆసరాకు శ్రీకారం చుడుతున్నాం
- సెప్టెంబరు 25న వైయస్సార్ విద్యా దీవెన ప్రారంభం
- కాలేజీలకు బకాయిలు లేకుండా ఫీజురియింబర్స్ మెంట్ ఇచ్చాం
- మొదటి త్రైమాసికానికి సంబంధించిన ఫీజులు నేరుగా పిల్లల తల్లుల చేతికే ఇస్తాం
- అక్టోబరులో రైతు భరోసాకు సంబంధించి రెండో విడత ఇస్తాం
- ప్రతి కుటుంబానికి రూ.4వేల చొప్పున
- పంటకోసుకునేందుకు లేదా రబీ అవసరాలకు
- తేదీ తర్వాత ప్రకటిస్తాం
- అదే అక్టోబరు నెలలో హాకర్స్‌కు సంబంధించి ఆర్థిక సహాయం చేస్తాం
- చిరు వ్యాపారులకు “జగనన్నతోడు” అనే కార్యక్రమం కింద ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు
- వడ్డీ లేకుండా సున్నా వడ్డీకే రూ.10వేల చొప్పున రుణం
- రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మందికి మేలు చేకూరుతుంది
- నవంబర్ నెలలో విద్యా దీవెనకు సంబంధించి రెండో దఫా
- పిల్లల ఫీజులు నేరుగా తల్లుల అకౌంట్‌కు
- డిసెంబర్‌మాసంలో అగ్రిగోల్డ్ బాధితులకు సహాయం
- కలెక్టర్లు, ఎస్పీలు, సీఐడీ విభాగాలు.. కోర్టుల నుంచి అనుమతులు తీసుకోవాలి
- జాబితాలను అప్రూవ్ చేయించుకోవాలి

- ఆ సమయానికల్లా... ఈ పనులు పూర్తికావాలి
- జనవరిలో అమ్మ ఒడి కార్యక్రమం ఉంటుంది
- రెండో ఏడాది అమ్మ ఒడి కార్యక్రమం
- జనవరి 2021 మాసంలోనే రైతు భరోసా చివరి విడత
- సంక్రాంతి నాటికి పంటను ఇంటికి తెచ్చుకునే సమయంలో రూ.2వేల రూపాయలు
- ఫిబ్రవరి 2021లో విద్యాదీవెన మూడో త్రైమాసికానికి సంబంధించి
- అలాగే వసతి దీవెన కూడా రెండో దఫా ఇస్తాం
- 2021 మార్చిలో పొదుపుసంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తాం
- జూన్‌మాసం వరకూ కూడా కార్యక్రమాలకు సంబంధించి మార్గదర్శకాలు ఇచ్చాం: సీఎం
- లబ్ధిదారులను గుర్తించడానికి, అలాగే అప్‌డేషన్ చేయడానికి ముందుగా క్యాలెండర్ చెప్తున్నాం: సీఎం
- ఎవరిపేరైనా అందులో లేకపోతే.. ఎలా నమోదు చేసుకోవాలి? ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి? ఎలా పరిశీలనచేయాలి?తదితర కార్యక్రమాలు జరగాలి
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ.. పథకాలు కచ్చితంగా అందాలి, నాకు ఓటు వేయకపోయినా పర్వాలేదు..:
- సోషల్ ఆడిట్ తప్పనిసరిగా జరగాలి:
- గ్రామ, వార్డు సచివాలయాలు చూస్తున్న జేసీ ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వరించాలి:
- గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏ సేవలు ఏ సమయంలోగా అందుతాయో.. మనం కాల పరిధిని నిర్ణయించాం. ఆ టైమ్‌లైన్స్ తప్పనిసరిగా పాటించాలి:
- దీనికోసమే ఈవ్యవహారాలకు ఒక జేసీని పెట్టాం:
- ఇది తప్పనిసరిగా అమలయ్యేలా కలెక్టర్లు చూడాలి:
- సరైన ప్రోటోకాల్స్ పాటించాలి:
- పెన్షన్లు, బియ్యం కార్డులు.. మంజూరు... ఇవన్నీ కూడా నిరంతరం జరుగుతుంటాయి:
- కొత్తగా యాడ్ అయ్యేవారుఉంటారు.. కాబట్టి ఇది నిరంతర ప్రక్రియ:

- జూన్ 4న వాహన మిత్ర కార్యక్రమం ఎంతో దూరంలో లేదు:
- వెంటనే దీనికి సంబంధించి చేయాల్సిన పనులన్నీ చేయాలి:

**ఖరీఫ్ సన్నద్ధత:**

- రైతు భరోసా కింద ఏప్రిల్, మే నెలల్లోమొత్తంగా రూ. 3675 కోట్ల రూపాయలు ఇచ్చాం:
- ఈ మే నెలలో దాదాపు రూ.2800కోట్లు ఇచ్చాం:
- దీనికి ముందు రైతు భరోసా– పీఎంకిసాన్ కింద ఏప్రిల్ నెలలో రూ.948 కోట్లు ఇవ్వడం జరిగింది:
- మొత్తంగా రూ. 3675 కోట్ల రూపాయలు ఇచ్చాం:
- ఖరీఫ్‌సన్నద్ధతలో భాగంగా మొట్టమొదటి అడుగుగా మే 15న ఈ డబ్బులు ఇచ్చాం:
- మే 18న విత్తన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం: సీఎం
- ఏపీ చరిత్రలో మొదటి సారిగా గ్రామస్థాయిలో విత్తనాలను పంపిణీచేశాం:
- గ్రామస్థాయి వరకూ, గడపవరకూ విత్తన పంపిణీని తీసుకెళ్లాం:
- 8.43 లక్షల క్వింటాళ్లు జిల్లాల్లో విత్తనాలు పెట్టడం జరిగింది:
- వరి, వేరు శెనగ తదితర విత్తనాలను జిల్లాలకు పంపడం జరిగింది:
- దీన్ని కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలి:
- గతంలో విత్తనాలకోసం పడిగాపులుకాసే పరిస్థితి:
- మండు టెండల్లో పెద్ద క్యూల్లో రైతులు నిలబడేవారు:
- అలాంటి పరిస్థితులనుంచి ప్రతి రైతుకూ టోకెన్లు ఇచ్చి గ్రామస్థాయిలోనే పంపిణీ జరుగుతోంది:
- ఎక్కడాగుమిగూడాల్సిన అవసరంలేదు:
- రైతలకు కూపన్లు ఇచ్చే వ్యవస్థను కలెక్టర్లు మానిటర్ చేయాలి:
- పొద్దుట 6 గంటనుంచి 10 గంటలవరకూ విత్తన పంపిణీ కార్యక్రమం చేయాలి:

- మ«ధ్యాహ్నం 4 నుంచి సాయంత్రం 7 గంటలవరకూ పంపిణీచేయండి:
- దీనివల్ల రైతులకు ఎండల తీవ్రత లేకుండా ఉంటుంది:
- విత్తన పంపిణీలో సాంకేతిక సమస్యలు లేకుండా చూసుకోండి:
- జిల్లాల్లో ఎక్కడ కూడా నకిలీ విత్తనాలు, పురుగు మందులు కనిపించకూడదు:
- కల్తీ విత్తనాలు వల్ల, కల్తీ పురుగు మందులు కారణంగా నష్టపోతున్నామనే మాట రాకూడదు:
- ఈవిషయంలో అధికారులు దూకుడుగా ఉండాలని కోరుతున్నా:
- కలెక్టర్లు, ఎస్పీలు సీరియస్‌గా తీసుకోవాలి:
- జూన్ 1 నుంచి ఎరువులు ఆర్బీకేల ద్వారా గ్రామాల్లో పంపిణీకి చర్యలు:
- ముందుగానే ఎరువులు రైతులకు ఎంత అవసరమో గుర్తించండి:
- గ్రామ సచివాలయాల స్థాయికి కూడా ఈ సమాచారం వెళ్లాలి:
- 11 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు ఇప్పటికే సిద్ధం చేశాం:
- మీమీ జిల్లాల్లో ఎరువులకు సంబంధించి నిల్వలపై పర్యవేక్షణచేయాలని కలెక్టర్లకు చెప్తున్నా:
- ప్రతి జిల్లాల్లో బఫర్ స్టాక్ ఉండాల్సిన అవసరం ఉంది:
- రైల్వే స్టేషన్లలో ర్యాక్‌మూవ్‌మెంట్‌పైనా కూడా కలెక్టర్లు దృష్టిపెట్టాలి:
- కంటైన్‌మెంట్ వల్ల కొన్నిరకాల సమస్యలు వస్తున్నాయి.. వాటినికూడా కలెక్టర్లు ఉండాలి:
- ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశాలు తప్పనిసరిగా జరగాలి:
- నీళ్ల విడుదలకు సంబంధించి కార్యాచరణ రూపొందించాలి:
- జిల్లా స్థాయిలో మండల స్థాయిలో అగ్రికల్చర అడ్వైజరీ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలి:
- రేపటి కల్లా దీనికి సంబంధించి మార్గదర్శకాలు వస్తాయి:
- ఆర్బీకే ద్వారా ఆ ఊళ్లో ఎలాంటి పంటలు వేయాలి? ఎలాంటి పంటలు వేస్తే ధరలు వస్తాయి? మార్కెటింగ్ వస్తుంది? అన్నదానిపై ఈ బోర్డులు సలహాలు ఇస్తాయి.:
- రైతులకు రుణాలు అందేలా... జిల్లా బ్యాంకర్ల సమావేశాలను కలెర్టులు వెంటనే నిర్వహించాలి:

- ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రుణాలు అందించాలి:
- రైతు భరోసాకు సంబంధించి బ్యాంకులు జమచేసుకోలేని ఖాతాల్లో వేశాం:
- వాళ్లు జమచేసుకోకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లదే:
- ఈనెల 20వ తేదీన 10,541 రైతు భరోసా కేంద్రాలను మనం ప్రారంభించబోతున్నాం:
- ఇంటర్నెట్ కనెక్షన్, కరెంటు సౌకర్యం ఉండేలా చూసుకోవాలని విజ్ఞప్తి:
- మే 27 నే రైతు భరోసా కేంద్రాలపై డ్రై రన్ నిర్వహించాలి:
- ఆర్బీకేలకు ప్రత్యేకంగా జేసీని కూడా పెట్టుకున్నాం:
- గ్రామంలో ఒక రైతుకు గిట్టుబాటు ధర రాకపోతే.. అదే గ్రామస్థాయిలో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ మార్కెట్ ఇంటెలిజెన్స్.. ప్రతిరోజూ పంపిస్తారు:
- దీన్ని పరిగణలోకి తీసుకుని రూ.3వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి ద్వారా మార్కెటింగ్‌శాఖ యాక్టివ్ అవుతుంది:
- ఆర్బీకేలను చూస్తున్న జేసీ, మార్కెటింగ్ శాఖ అధికారులు.. కలెక్టర్ మార్గదర్శకాలతో రైతుకు గిట్టుబాటు ధర అందించేలా చర్యలు తీసుకుంటారు:
- ఆర్బీకేల ద్వారా ఇ క్రాపింగ్ జరుగుతుంది:
- నాణ్యతతో కూడిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఆర్బీకేలా ద్వారా లభ్యం అవుతాయి:
- భవిష్యత్తులో ఈ రకంగా ఆర్బీకేలు కీలక పాత్ర పోషిస్తాయి:
- ఆర్బీకేల భవనాల నిర్మాణానికి, దీనికోసం స్థలాల గుర్తింపుపై కలెక్టర్లు దృష్టిపెట్టాలి:
- అలాగే గ్రామ, వార్డు సచివాలయాల్లో వైయస్సార్ క్లినిక్స్‌కు సంబంధించి కూడా కలెక్టర్లు దృష్టిపెట్టాలి:
- ఆధార్ సీడింగ్ కారణంగా 4శాతం రైతు భరోసా డబ్బులకు సంబధించి సమస్యలను వెంటనే తీర్చండి: సీఎం

**ఉపాధిహామీ:**

- కేంద్ర ప్రభుత్వం అదనంగా రూ.40వేల కోట్లను ఉపాధిహామీకోసం కేటాయించింది:

- చాలామంది కూలీలు వివిధ రాష్ట్రాలనుంచి వెనక్కి వచ్చేశారు :
- వీరందరికీ కూడా బాగా పనులు కల్పించాలి:
- అందరికీ జాబ్‌కార్డులు ఇవ్వాలి:
- వలస కూలీలు అందరికీ కూడా జాబ్‌కార్డులు ఇవ్వాలి:
- వారికి తప్పనిసరిగా పనులు కల్పించాలి:
- ఉపాధి హామీ పనులకు హాజరవుతున్నకూలీల సంఖ్యను ఇప్పుడు ఉన్నదానికన్నా రెట్టింపు చేయాల్సి ఉంది

## గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్స్:

- గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్‌త్‌క్లినిక్‌స్‌కు సంబంధించి స్థలాల గుర్తింపు పూర్తి కావాలి:
- రోజువారీగా సమీక్ష చేయాలి:
- జూన్ 15 కల్లా స్థలాల గుర్తింపు పూర్తి కావాలి:
- ప్రతి గ్రామ సచివాలయంలో ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను పూర్తిగా వినియోగించుకోండి:

## తాగునీరు:

- వచ్చే 2–3 రోజుల్లో వేసవి కాలంలో తాగునీటి సమస్యలను తీర్చడంపై దృష్టిపెట్టాలి:
- ఎక్కడా కూడా తాగునీరు దొరకలేదనే మాట రాకూడదు:
- 3021 ఆవాసాలకు 14861 ట్యాంకర్ల ట్రిప్పుల ద్వారా నీటిని అందిస్తున్నారు:
- చిత్తూరు,  అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో పశువులకుతాగునీరు అందిస్తున్నారు:
- 403 బోర్ వెల్స్ కూడా పనిచేస్తున్నాయి:
- అలాగే పట్టణ ప్రాంతాల్లో 120 చోట్ల తాగునీటి కొరతను తీర్చడానికి చర్యలు తీసుకుంటున్నారు:
- ఈ పనులన్నింటినీ కూడా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలి:
- తాగునీటికి కొరత ఉందనే మాట రాకూడదు:

- ప్రతిరోజూ కూడా తాగునీటి సమస్యలు, కొరతను తీర్చడంపై దృష్టిపెట్టాలి:

## ఇసుక, మద్యం అక్రమాలపై దృష్టి:

- వర్షాకాలం వచ్చేలోగా కావాల్సిన ఇసుకను అందుబాటులో ఉంచాలి:
- తప్పనిసరిగా నిల్వలు పెంచాలి:
- దీనికి సంబంధించి ప్రత్యేక జేసీని కూడా పెట్టాం:
- ఇసుక, మద్యం అక్రమ రవాణాలను అడ్డుకోవాలి
- యువ ఐపీఎస్ అధికారులను పెట్టాం, మద్యం అక్రమాలకు చెక్ చెప్పడానికి:
- తొలిసారిగా మనం ఈ బాధ్యతలను పోలీసు విభాగానికి అప్పగించాం:
- ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశాం:
- అక్రమంగా మద్యం తయారు కావడం, అక్రమంగా రవాణా చేయడం ఎక్కడా కనిపించకూడదు:
- ఎస్పీలు కూడా దీనిపై దృష్టిపెట్టాలి:
- అక్రమం ఇసుక, మద్యం వెనుక ఎవరున్నా కూడా ఖాతరు చేయడకూడదు:
- సీసీ కెమెరాలు కూడా పూర్తిగా పనిచేయాల్సి ఉంటుంది:
- చెక్‌పోస్టులు కూడా సరైన విధంగా పనిచేయాలి:
- ఇవన్నీ సక్రమంగా పనిచేయాల్సిన బాధ్యత జేసీలదే:

## స్కూళ్లలో నాడు – నేడు:

- ఆగస్టు 3న స్కూళ్లు ప్రారంభం: సీఎం
- జులై నెలాఖరులోగా మొదటి విడతలో చేపట్టిన 15,715 స్కూళ్లలో నాడు–నేడు కింద అభివృద్ధి పనులు పూర్తిచేయాల్సి ఉంది
- 9 రకాల సదుపాలను కల్పించాల్సి ఉంది
- దీనికి సంబంధించి రూ.456 కోట్ల రివాల్వింగ్ ఫండ్ కూడా విడుదల చేశాం

- జులై నెలాఖరు కల్లా అన్ని స్కూళ్లలో పనులు పూర్తి కావాలంటే.. కలెక్టర్లు ప్రతిరోజూ రివ్యూ చేయాలి
- ఈ పనులకోసం సిమెంటు, ఇసుక సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలి:

**ఇళ్లపట్టాలు:**

– మే 31లోగా భూ సేకరణ, ప్లాట్లను సిద్ధంచేయడం తదితర అన్ని పనులు కూడా పూర్తికావాలి:సీఎం

– 99శాతం భూ సేకరణ పూర్తయ్యింది

– 90.8శాతం లే అవుట్ల పని పూర్తయ్యింది

– మార్కింగ్ 80.09శాతం పూర్తయ్యింది

– లాటరీ 12,66,253 మంది లబ్ధిదారులకు పూర్తయ్యింది

– మే 31లోగా ఈ పనులన్నీ పూర్తికావాలి

– ఇల్లులేని నిరుపేద ఉండకూడదు

– అర్హత ఉండీ ఇంటి స్థలం ఇవ్వలేదనే మాట రాకూడదు

– గత కలెక్టర్ల సమావేశంలో ఎవరైనా మిగిలిపోతే వారి నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి మే 21 వరకూ సమయం

– మే 30 కల్లా వెరిఫికేషన్ పూర్తికావాలి

– ఇళ్లపట్టాలకు సంబంధించి తుది జాబితా జూన్ 7న ప్రకటించాలి

– అదనంగా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ల్యాండు సమీకరణ, వాటి అభివృద్ధి జూన్ 30 నాటికి పూర్తి కావాలి.

– ఇప్పటివరకూ ఇళ్లపట్టాలకోసం రూ.4,436.47 కోట్ల రూపాయలను విడుదలచేశాం

– పద్ధతి ప్రకారం అన్నీ జరిగేట్టుగా చూడాలని కలెక్టర్లను కోరుతున్నాం.

## జిల్లాకు ముగ్గురు జేసీలు:

- ప్రతి జిల్లాకు జేసీ –1, జేసీ–2, జేసీ –3 ఉన్నారు:
- ఒక జేసీకి రైతు భరోసా, రెవిన్యూ, రెండో జేసీకి గ్రామ, వార్డు సచివాలయాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప అప్పగించాం, మూడో జేసీకి ఆసరా మరియు వెల్ఫేర్ కార్యక్రమాలు అప్పగించాం
- వీరందరివీ ముఖ్యమైన విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది
- గ్రామ, వార్డు సచివాలయాలు చూసే జేసీ చాలా కీలకం
- మనం నిర్దేశించిన సమయంలోగా గ్రామ, వార్డు సచివాలయాల్లో సేవలు అందించాల్సి ఉంటుంది
- గతంలో ప్రభుత్వ కార్యక్రమాలమీద ఇంత దృష్టిఎప్పుడూ పెట్టలేదు
- చరిత్రలో ఎప్పుడూ కూడా గ్రామంమీద ఇంత శ్రద్ధ పెట్టలేదు
- ఎవరైనా గ్రామంలోకి అడుగుపెడితే గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, ఇంగ్లిషులో బోధించే పాఠశాల, వచ్చే ఏడాది నుంచి జనతా బజార్ ఇవన్నీ కనిపిస్తాయి
- చరిత్రలో ఎప్పుడు కూడా గ్రామాల మీద ఇలాంటి దృష్టిపెట్టలేదు
- మొత్తం విలేజ్ రూపురేఖలు మారుస్తున్నాం
- నాడు నేడు కార్యక్రమంతో ఊరిలో పాఠశాల రూపురేఖలు మారుస్తున్నాం
- ఫర్నిచర్, బ్లాక్‌బోర్డ్స్ ఇలా 9 రకాల సదుపాయాలు కల్పిస్తున్నాం
- అలాగే గ్రామ సచివాలయాన్ని తీసుకొస్తున్నాం
- నిర్ణీత సమయంలోగా సేవలందిస్తున్నాం
- పారదర్శకంగా.. సంతృప్త స్థాయిలో పథకాలు అందిస్తున్నాం
- విలేజ్ క్లినిక్స్‌లో 24గంటలూ ఏఎన్ఎం అందుబాటులో ఉంటారు.
- ఆశా కార్యకర్తలకు అదే రిపోర్టింగ్ పాయింట్ అవుతుంది...
- రైతు భరోసా కేంద్రాల ద్వారా కూడా పూర్తిగా గ్రామాల స్వరూపాన్ని మారుస్తున్నాం

- రైతులు ఉత్పత్తిచేసిన దాంట్లో కనీసం 30శాతం స్థానిక మార్కెటింగ్ అవకాశాలు కల్పించడానికి జనతా బజార్లను ఏర్పాటు చేస్తున్నాం...
- ఇంత ఫోకస్ ఎప్పుడూకూడా పెట్టేలేదు
- మద్యం వినియోగాన్ని బాగా తగ్గించే కార్యక్రమాలు చేపడుతున్నాం
- అధికారంలోకి వచ్చిన వెంటనే లిక్కర్ రేట్లు పెంచాం
- మద్యం దుకాణాల సంఖ్య  తగ్గించాం
- బెల్టుషాపులు ఎత్తివేశాం
- పర్మిట్ రూంల ఎత్తివేశాం
- మద్యం అమ్మే వేళలు కూడా తగ్గించాం
- ఇంకా రేట్లు పెంచి.. ఇంకా దుకాణాలు తగ్గించి.. బాగా వినియోగాన్ని తగ్గించాం
- కలెక్టర్లకు అన్నిరకాలు తోడుగా ఉండడానికి ముగ్గురు జేసీల వ్యవస్థను తీసుకు వచ్చాం
- ప్రతి ఒక్కరికీ విధులు కేటాయించాం
- జేసీలందరి పనితీరుపైన కూడా మేం నిరంతరం పర్యవేక్షణ చేస్తాం
- మీరంతా యువ ఐఏఎస్ అధికారులు.మీరు బాగా చేస్తే.. మీరు మంచి ఎలివేషన్ పొందుతారు
- నాకు ఓటు వేయనివారు అయినా పర్వాలేదు.. అర్హత ఉంటే పథకాలు అందాలని చెప్తున్నాం
- లిక్కర్ అండ్ శాండ్‌మీద కూడా కొందరు యువ ఐపీఎస్‌లను పెట్టాం
- నిజాయితీ కూడిన వ్యవస్థగా పనిచేయాలి
- ఎవరున్నా కూడా ఉపేక్షించాల్సిన పనిలేదు.దీన్ని ఎలా డీల్ చేస్తామన్న విషయంమీద రాష్ట్రం, దేశం మనవైపు చూస్తున్నాయి
- మద్య నియంత్రణ కోసం చాలా చర్యలు తీసుకున్నాం
- పక్కరాష్ట్రాల్లో మద్యాన్ని ఎలా తాగించాలన్న ఆలోచన చేస్తున్నారు.మనం మద్యాన్ని ఎలా తగ్గించాలని ఆలోచన చేస్తున్నాం